నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
19 వ వసంతంలోకి..
బుధవారం | 22 అక్టోబరు 2025 | పేజీలు 8





## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

ఒంగోలులో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

జోరువానలో అమరవీరులకు ఘన నివాళులర్పించిన మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యేలు, డాక్టర్ ఉగ్ర, బిఎన్, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

8 లో...






## అమరవీరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

బాపట్లలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

గౌరవ వందనం అనంతరం 'స్మృతి పేరేడ్'

ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగేశన, జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్

8 లో...


## అభివృద్ధి, సంక్షేమం అమలుపై సమీక్ష

### వర్షాల నేపథ్యంలో సాంకేతిక సమస్యలు తలెత్తనివ్వొద్దు: మంత్రి గొట్టిపాటి నాగేశ్వరరావు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సోమవారం మంత్రి గొట్టిపాటి అధికారులకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ అధికారులకు విద్యుత్తు తదితర శాఖల అధికారులతో స్థానిక పుట్టావారిపాలెం అడ్డరోడ్డులో గొట్టిపాటి అతిథి గృహంలో ఆయన అధికారులకు సూచించారు. రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రైతులకు అందాల్సిన పనిముట్లను సకాలంలో అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాలు అధికంగా పడుతున్నందు వల్ల ఎప్పటికప్పుడు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సకాలంలో రైతులకు యూరియా అందించేందుకు ఎప్పటికప్పుడు పైఅధికారులతో సొసైటీ అధ్యక్షులు, సెక్రటరీలు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో తగు సలహాలివ్వడంలో నాయకులు, కార్యకర్తలకు సూచించారు. త్వరలో గ్రామ స్థాయిలో మండల స్థాయిలో కమిటీలను మిగతా 6లో









## సీఎం సంకల్పానికి దేవుని ఆశీస్సులుండాలి

### శింగరకొండలో మంత్రి డాక్టర్ స్వామి, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు

అద్దంకి, మేజర్‌న్యూస్: సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుకు ప్రసన్నాంజనేయస్వామి ఆశీస్సులు ఎపుడూ ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మంత్రికి పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకర్, పాలకమండలి సభ్యులు ఘనస్వాగతం పలికారు. పూర్ణకుంభ స్వాగతంతో ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మే 19న జరిగిన కుంభాభిషేకం నాడు విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు హాజరైనట్లు గుర్తు చేశారు. తన కుటుంబంతో పాటు రాష్ట్రప్రగతి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రికి స్వామివారి ఆశీస్సులుండాలని కోరారు. భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా ఆశీర్వదించమని స్వామివారిని కోరినట్టు మంత్రి వెల్లడించారు. పాలకమండలి సభ్యులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## శిద్ధా రాఘవరావు నివాసంలో దీపావళి సందడి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దీపావళి పండుగ నేపథ్యంలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, సతీమణి లక్ష్మీపద్మావతి, తనయుడు శిద్ధా సుధీర్‌కుమార్, కోడలు శృతి, మనవరాలు, మనవళ్లతో కలిసి సోమవారం టపాసులు పేల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరికీ స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.





## త్రోబాల్ పోటీలకు యాజలి విద్యార్థులు ఎంపిక

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు కర్లపాలెం మండలం యాజలి హైస్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయురాలు సుగుణమణి తెలిపారు. వీరు అక్టోబర్ 24 నుంచి 25 తేదీలలో గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ లో యాజలి హైస్కూల్ కు చెందిన కె.తిరుపతమ్మ,ఏ.హాసిని,కె.శ్రీవల్లి డి.దినేష్ లు అడనున్నారని ప్రధానోపాధ్యాయురాలు సుగుణమణి తెలిపారు. భవిషత్ లో విద్యార్థులు ఇంకా మంచి విజయాలు సాధించాలని విద్యారులను అభినందించారు.విద్యార్థులను అభినందించిన వారిలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్. వెంకటేశ్వర్లు,పి డి మెర్సీ,ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## పక్షవాతం బాధితునికి టిడిపి నాయకుల ఆర్థిక సాయం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మూడు నెలలుగా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న పుల్లలచెరువు ఎస్సీ కాలనీకి చెందిన దొరడ్ల సత్యంను పుల్లలచెరువు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లెక్కల అనిల్‌కుమార్ పరామర్శించి, మంచి మనసుతో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, సర్పంచ్ బడిపాటి ఓబులు, నీటి సంఘం అధ్యక్షుడు కొలుకులూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు సత్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## ఎడ్లూరుపాడు విఆర్ఓకు ఘన సత్కారం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో వీఆర్వోగా పని చేస్తూ మెగా డీఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్‌గా పోస్టుకు ఎంపికైన సందర్భంగా మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విఆర్ఓ ఈ.మల్లికార్జున రావు, తాసిల్దార్ పి.మురళి సత్కార కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఓ విధులు చేపడుతూ మెగా డీఎస్సీలో పొందటం గొప్ప విశేషం అన్నారు. కురిచేడు గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్‌కి బదిలీపై వెళ్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూ టీ తాసిల్దార్ ప్రసనేశ్వరి, ఆర్ఐ ప్రసన్న, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల్ని ఆదుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ఆక్వా ఎగుమతులలో నెంబర్ వన్ స్థానంలో ఉందని బిజెపి నాయకుడు పిన్ని సాంబశివరావు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం ఆక్వా ఎగుమతులలో 60 శాతం వాటా ఆంధ్రప్రదేశ్ దేనని ఈ ఆక్వా పంటలు మరియు ఎగుముతులలో ఆంధ్రప్రదేశ్లో కొన్ని లక్షల మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకం వల్ల 66 వేల కోట్లు ఆక్వా రైతుల మీద అదనపు భారం పడిందన్నారు. అసలే ఆక్వా రైతులు వేసిన రొయ్యల చెరువులకు వైరస్ నుంచి మరియు అధిక పెట్టుబడులతో అప్పుల ఊబిలోకి పడ్డారని మరియు కొందరైతే ఆత్మహ త్యలకు పాల్పడుతుంటే ట్రంప్ విధించిన అధిక సుఖం వల్ల ఆక్వా రైతులు వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆరోపించారు. ఇకనైనా ఆక్వా రైతులకు రాజకీయాలు ప్రక్కన పెట్టి ప్రత్యన్మయ మార్గాలను ఆలోచించి ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిన్ని సాంబశివరావు పేర్కొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా రోటరీ సేవలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి కార్యాలయాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రామప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా సందర్శించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన గాజుల పాలెం హైస్కూల్, వేలమూరిపాడు రోడ్డు లోని రోటరీ పార్కులో మొక్కలు నాటారు. తర్వాత సింగర కొండలో జరిగిన సభలో, శ్రీరామ వృద్ధుల ఆశ్రమానికి సీనియర్ రొటేరియన్ జాగర్లమూడి శివకుమారి ఇచ్చిన రెండు లక్షల రూపాయలు విరాళం, కాకతీయ సేవా సత్రం వద్ద గల వినాయక స్వామి మందిరానికి ఇచ్చిన విరాళం లక్ష రూపాయలు రావూరి రంగయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ రోటరీ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అనేక సేవలు అందిస్తున్నదని, ప్రతి సభ్యుడు రోటరీ ఫౌండేషనుకి నిధులు సమకూర్చి రోటరీని బలోపేతం చేయాలని, స్థానిక క్లబ్ వారు కూడా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు సెక్రటరీ అలహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ ఫణింద్ర బాబు, రోటరీ సభ్యులు పి ఎల్ వి నరసింహారావు, ఉదయ భాస్కర్, సందిరెడ్డి శ్రీనివాసరావు, అద్దంకి లేవి ప్రసాద్, షేక్ మొహమ్మద్ రఫీ, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, చప్పిడి వీరయ్య, కాకర్ల వెంకటేశ్వర్లు, మల్లాది శ్రీనివాసరావు, లక్ష్మీరెడ్డి, పసుపులేటి ఆంజనేయులు, పువ్వాడ రామకోటేశ్వరరావు, వూటుకూరి రామకోటేశ్వరరావు, అన్నంగి సుబ్బారావు, చుండూరి మురళి సుధాకర్ రావు, అంజాద్ భాషా, కాకర్ల వెంకటేస్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సేవలు మరువలేనివి: ఎస్సై



కొమరోలు, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో కర్తవ్యం కోసం అమరులైన పోలీసు సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఎస్ఐ జె నాగరాజు మంగళవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అమరవీరులైన పోలీస్ సిబ్బంది కోసం కొన్ని నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా తమ అసువులను బాసి, ప్రాణాలను సహితం లెక్కచేయకుండా సేవలంది ంచారని అటువంటి వారి సేవలు ఎనలేనివి వెలకట్టలేనివి అని తెలియజేస్తూ వారిని స్మరిం చుకుంటూ వారికి నివాళులర్పించడం జరిగిం ది. పోలీస్ సిబ్బంది ప్రజలకు రక్షణ కల్పించ డంలో విధిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా కర్తవ్యం నిర్వహణకై అమరులయ్యారని వారికి గుర్తుగానే నేడు ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరపడం జరుగుతుందని, అందులో భాగంగానే నేడు అమరవీరుల సంస్మరణ సభ ను జరిపి, కర్తవ్య నిర్వహణలో అమరులైన పోలీస్ సిబ్బందికి నివాళులర్పిస్తూ, జోహార్లు తెలియజేస్తూ, నినాదాలతో భారీ ర్యాలీని కూడా నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ కూడా అమరులైన వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, కర్తవ్య నిర్వహణలో ఏ మాత్రం వెనుకడుగు వేయ రాదని తెలియజేశారు కార్యక్రమంలో ఏఎస్ఐ మునాఫ్, స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## పోలీసు సంస్మరణ దినోత్సవ ర్యాలీ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా పుల్లలచెరువు గ్రామంలో విద్యా ర్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుల్లల చెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంపత్ కుమార్ నాయకత్వం వహించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరులను స్మరించుకుంటూ విద్యార్థులు 'జై జవాన్ – జై హింద్' వంటి నినాదాలతో ఊరంతా ప్రదర్శన నిర్వహించారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమంలో పాల్గొని పోలీసు వ్యవస్థకు తమ మద్దతు తెలిపారు. ఎస్ఐ మాట్లాడు తూ 'దేశ భద్రత కోసం సేవలందిస్తున్న పోలీసుల త్యాగా లను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలి' అన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదరాజుపాలెంలో నూతన చర్చి ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం గ్రామం యస్సీకాలనీలో నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాలనారాయణ, పంచాయతీ సర్పంచ్ పందిళ్ళనాగమణి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలో దద్దాల, నాయకులు పాల్గొని పాస్టర్లు ఆశీర్వాదం స్వీకరించారు. అనంతరం దద్దాల మాట్లాడుతూ క్రైస్తవసోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యేసుక్రీస్తు ప్రభువు ఆశీస్సులు ప్రతిఒక్కరికి ఉండాలని కులమత వర్గాలకు అతీతంగా అందరూ ఐకమత్యంగా సోదరస్వభావం కలిగి కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్మాణానికి సహకరించి నందుకు దద్దాల, సర్పంచ్ నాగమణి, ఇతర నాయకులను చర్చిపెద్దలు సన్మానించారు. చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన దద్దాలకు అదేవిధంగా రెండులక్షల రూపాయలు విరాళం ఇచ్చిన సర్పంచ్ పందిళ్ళ నాగమణికి ఆర్థిక సహకారాన్ని అందించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలుపుటున్నట్లు చర్చి నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో దద్దాలనారాయణ, సర్పంచ్ పందిళ్ళ నాగమణి, వైసిపి టియుసి జిల్లాఅధ్యక్షుడు మితికేలగు రవయ్య, పలువురు మండల నాయకులు, స్థానికులు, పలువురు క్రైస్తవసోదరులు పాల్గొన్నారు.



## మోపాడు రిజర్వాయర్‌ను సందర్శించిన మోరుబోయిన

పామూరు, మేజర్‌న్యూస్: వర్షాలు పడుతున్న నేపథ్యంలో మోపాడు రిజర్వాయర్‌ను మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు మంగళవారం సందర్శించారు. రిజర్వాయర్‌లో నీటి ప్రవాహం, గేట్లు, బండ్ల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మోరు బోయిన నరసింహారావు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతే నాకు మొదటి ప్రాధాన్యం అన్నారు. ఎక్కడ చిన్న లోపం కనిపించినా వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకుంటాం అని అన్నారు. స్థానిక ప్రజల అభ్యున్నతే తన ధ్యేయమని నరసింహారావు పునరుద్ఘాటించారు. ప్రజల్లో ఎప్పటికప్పుడు అప్రమత్తత కలిగించేందుకు అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. మోపాడు రిజర్వాయర్ ప్రజల కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.ప్రజల విశ్వాసమే నా బలం ఈ విశ్వాసాన్ని నిలబెట్టడం నా కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ సందర్శనలో వీఆర్వో తాడిబోయిన రామాంజనేయులు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## పోలీసు సంస్మరణ దినోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో రామాయపట్నంలోని పల్లెపాలెం గ్రామంలో మెరైన్ సిఐ శివన్నారాయణ, ఎస్ఐ ఈశ్వరయ్య, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంత రం పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు.

# కిట్స్‌లో పోలీస్ అమరుల దినోత్సవ వేడుకలు




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని క్రిష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు పెద్దరావీడు పోలీస్ స్టేషన్‌తో సంయుక్తంగా పోలీసుల అమర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ సాంబ శివయ్య, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పెద్దరావీడు పోలీస్ స్టేషన్ నుండి దేవరాజుగట్టు వరకు ర్యాలీ నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో పోలీసులు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన సహచరులను స్మరించుకు న్నారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ పోలీస్ స్మృతిదినం ప్రాముఖ్యతను వివరించి, దేశ భద్రత కోసం నిరంతరం సేవ చేస్తున్న పోలీస్ సిబ్బంది త్యాగాలను గుర్తుంచుకోవాలని అన్నారు. కళాశాల తరఫున పాల్గొన్న ఎంఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి. అనిల్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎదుర్కొనే సవాళ్లు, బాధ్యతలు, వారి సేవా తత్వం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పోలీస్ శాఖ పట్ల గౌరవభావం, సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోలీస్ సిబ్బందితో పరస్పర చర్చలు జరిపి, వారి విధులు, సేవా తత్వం గురించి నేర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.కృష్ణా రెడ్డి పర్యవేక్షించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి.అనిల్‌కుమార్ సమన్వయం చేశారు.



## బధిరుల పాఠశాలలో టపాసులు పంపిణీ

చీమకుర్తి,మేజర్‌న్యూస్: డాక్టర్ మద్దాళిమాధవరావు తనయుడు పవన్ కుమార్ 18వ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి బాణసంచాను చీమకుర్తి ఎస్ కే ఆర్ బధురుల పాఠశాలలో శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు చేతుల మీదగా షుమారు 100మంది బధిరుల విద్యార్థులకు దీపావళి టపాసులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన కొడుకు పవన్‌కుమార్ వర్ధంతి సందర్భంగా 18 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా బదురుల పాఠశాలలోని విద్యార్థులకు దీపావళి మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. తొలుత పవన్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి ఎస్ కే ఆర్ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్ అంజిరెడ్డి మరియు ఉపాధ్యాయులకు డాక్టర్ మద్దాళి మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు చర్యలు

### ఒఎంసి కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఒంగోలు నగరంలో ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు చర్యలు చేపట్టామని నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది నగరంలో పర్యటించి ప్రధాన డ్రెయినేజి,మురుగు నీటి కాలువలను యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి వాన నీరు సవ్యంగా పోతురాజు కాలువ, నల్లకాలువలకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. భారీ వర్షాల సందర్భంగా ఎమైనా అవాంతరాలు తలెత్తిన నేపధ్యంలో వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నగర పరిధిలోని అన్నీ సచివాలయాల సిబ్బందిని ఆదేశించామని పేర్కొన్నారు. నగర ప్రజల నుంచి సమస్యలు, సూచనలు స్వీకరించేందుకు గాను కార్పొరేషన్ కార్యాలయంలో 08592-227766 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ఫోన్ నెంబర్‌లో 24×7 పద్ధతిన సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలు తెలియజేసే సమస్యలు, సూచనలు స్వీకరించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## ఉపాధి కూలీల ఈకెవైసి పరిశీలించిన ఎంపిడిఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని యంపీడిఓ వి.ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వి.బైలు, చెన్నపునాయునిపల్లె గ్రామాల్లో ఏపీఓ సుబ్బారావుతో కలిసి ఉపాధి సిబ్బంది చేపడుతున్న ఈకెవైసి పురోగతిని యంపీడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా యంపీడిఓ మాట్లాడుతూ నవంబర్ నెల నుండి ఈకెవైసి చేయని కూలీలకు ఉపాధిపథకం కింద చేపడుతున్న పనులకు హాజరు కావడానికి వీలులేదని ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఉపాధిసిబ్బంది ఈకెవైసి మీద ప్రజలకు అవగాహన కల్పించి త్వరితగతిన పూర్తిచేయాలని రోజువారి పురోగతిని పరిశీలించాలని ఏపీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఓ సుబ్బారావు, టిఏ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## నాదెండ్ల రంగయ్యకు దారపనేని ఘన నివాళి



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదెండ్ల రంగయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం యర్రంరెడ్డి పల్లెలో జరిగిన కార్యక్రమంలో రంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల పట్ల మమకారం సేవాభావం నాదెండ్ల రంగయ్య అందరి హృదయాల్లో నిలబెట్టాయి అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగయ్య కుటుంబ సభ్యులు సోదరుడు బురగ వెంకట రామయ్య, నాగమ్మ, కుమారుడు దేవి ప్రసాద్, కుమార్తెలు యం. లక్ష్మీదేవి, బి.శ్రీలక్ష్మి, యం. రాజేశ్వరి, కుమారులు నాదెండ్ల రమేష్, నాదెండ్ల రవికుమార్, మనవళ్లు యం.మనోజ్, యం.నిఖిల్, బి.వెంకటేష్, మనవరాళ్లు బి.ఉషశ్రీతో పాటు, మూడియాల మురళీకృష్ణారెడ్డి, మందలాపు తిరుపతినాయుడు, మాగంటి సిద్ధయ్య, శివారెడ్డి, వేమూరి నవీన్, నాదెండ్ల రవితేజ, ఉండేలా సుబ్బారెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, కొలూరి ఖాజా రహంతుల్లా, యరశింగ్ రాయుడు తదితరులు పాల్గొని రంగయ్యకు నివాళులర్పించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివి: సిఐ




పామూరు, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివని ప్రజలు, విద్యార్థులు పోలీసులపై సోదర భావంతో నిలవాలి అని సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.భీమా నాయక్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఘన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించి పట్టణంలోని ప్రధాన వీధులలో విస్తృతంగా సాగింది. అక్షర కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు నేతృత్వంలో విద్యార్థులు ర్యాలీపై కృషి చేసి పోలీసుల త్యాగాలను గుర్తుచేసే సందేశాన్ని మరింత బలోపేతం చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎం.బీమా నాయక్ మాట్లాడుతూ పోలీసుల శాంతి, భద్రతను కాపాడేందుకు ప్రాణాలను అర్పించిన అమర వీరుల త్యాగాలు మరవలేనివన్నారు. ప్రజలు, విద్యార్థులు, పోలీసుల సేవలను గుర్తు చేసుకుని సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.కిషోర్‌బాబు, చంద్రశేఖర పురం ఎస్సై ఎం.వెంకటేశ్వర నాయక్, వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని, ఏఎస్ఐ షేక్ జిలాని బాషా, రమణయ్య, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాను ప్రభావంతో అధికారులు అప్రమత్తం

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడడం వలన వాయుగుండంగా మారి రాబోవు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడ తాయని వాతావరణ శాఖ హెచ్చరికతో మండల రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు, సముద్ర తీరప్రాంతాలైన మండలంలోని అనంతవరం, తాళ్లపాలెం, పసుకుదురు, కేసు పాలెం, తేటపురం, గ్రామాలతో పాటు ఆలకూరపాడు, వెలగపూడి గ్రామాల ప్రజలకు భారీ వర్షాల వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అవసరమైతే లోతట్టు ప్రాంత సముద్ర ప్రజలను టంగుటూరు కి తరలించి శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామానికి వీఆర్వో, సచివాలయ సిబ్బందిలను టీములుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీరు ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల నుండి మండల తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించాలని, దీని విషయమై తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆంజనేయులు తెలిపారు.

## ఎర్రజెండా ముద్దుబిడ్డకు అభినందనలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక

### పామూరు మండలంలో సిపిఐ ఘన సంబరాలు



పామూరు, మేజర్‌న్యూస్: ఎర్రజెండా ముద్దుబిడ్డ గుజ్జుల ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పామూరు మండల నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక గుజ్జల యల్లమందా రెడ్డి భవన్ వద్ద టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుతూ సంతోషం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మోకాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఎన్నో ఉద్యమాలలో పాల్గొని సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టడం పార్టీకి గౌరవం కార్యకర్తలకు గర్వకారణం అన్నారు. కుటుంబాన్ని పక్కన పెట్టి ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన యువ నాయకుడు ఇలా ఘనమైన స్థానానికి చేరడం ఎంతో ఆనందదాయకం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు పాలపర్తి మస్తాన్‌రావు, వెంకటరెడ్డి, సూరిబాబు, వజ్రాల సుబ్బారావు, రఘునాథ్‌రెడ్డి, మహేష్, రవి, దేవయ్య,సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంగులూరులో అమెరికా అధ్యక్షుడి దిష్టిబొమ్మ దగ్ధం



పంగులూరు, మేజర్ న్యూస్: అమెరికా అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను సోమవారం సాయంత్రం పంగులూరులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ట్రంప్ విధానాలను వ్యతిరేకంచండి, భారతదేశాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక పరిస్థితిని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్నాడని అన్నారు. అనంతరం ట్రంపు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పూసపాటి సుబ్బరాజు, ప్రజానాట్యమండలి నాయకులు సరికొండ రామచంద్రరాజు, రైతులు తలపనేని సుబ్బారావు, పోతుగంటి ఆధుం సాహెబ్, తానికొండ సుధాకర్, సాంబయ్య, శ్రీనివాసరావు, హనుమంతరావు,ఎన్.అంజయ్య, చిలుకూరి సాంబశివరావు,పలువురు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం జరిగిన దీపావళి పర్వదిన వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వగృహంలో దీపావళి పర్వదిన వేడుకలను మంత్రి డాక్టర్ స్వామి కుటుంబం సందడి సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి పలు టపాకాయలను కాల్చారు. కుటుంబ సభ్యులు వివిధ రకాల టపాకాయలను, చిచ్చుబుడ్డి లను, కాకర పువ్వొత్తులను కాల్చి ఆనందించారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు దీపావళి పర్వదినాన్ని ఆనంద సంతోషాల మధ్య ఘనంగా నిర్వహించారు. పేద ధనిక అని భేదం లేకుండా వారి స్థోమతను బట్టి వివిధ టపాకాయలను పేల్చి ఆనందించారు.



## కార్తీక పౌర్ణమి ఏర్పాట్లపై సమీక్ష

బాపట్ల, మేజర్‌న్యూస్: నవంబర్ 5న కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏర్పాట్ల పై మండలం పరిధిలోని సూర్యలంక సముద్ర తీరం వద్ద వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతులపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఆర్డీఓ గ్లోరియా, ఎమ్మార్వో షాలిమా, డీఎస్పీ రామాంజనేయులు కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీస్ డిపార్ట్మెంట్ వారు అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తులకు సముద్ర ఒడ్డున ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముఖ్యంగా మహిళా భక్తులు బట్టలు మార్చుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖన ఆదేశించారు.



## అమ్మవారి ఆలయానికి ఐఏఎస్ ఐపీఎస్ రాక

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో ఈరోజు జరిగే 81 వ అమావాస్య హోమ కార్యక్రమానికి అనేకమంది సుదూర ప్రాంతాల నుండి విచ్చేసి హోమ కార్యక్రమాలలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా శ్రీ అమ్మవారికి మహాకాల దుర్గాదేవిగా దర్శనమిచ్చారు బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ ఎస్ సత్యనారాయణ ఐఏఎస్,శ్రీ లక్ష్మీ నారాయణ ఐపీఎస్ అమ్మవారి ఆలయానికి విచ్చేసి ఈరోజు రాహుకాలంలో జరిగే విశిష్ట హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్లో మరి ఎక్కడజరగని ఈ అమావాస్య హోమ కార్యక్రమాలు చందోలు ఆలయంలో జరగటం చాలా ప్రాముఖ్యత సంతరించుకుంది. వచ్చిన భక్తులందరికీ దేవస్థానం ధర్మకర్తల మండలి సహకారంతో భక్తకోటికి వివిధ ప్రసాద వినియోగములు మంచినీటి సౌకర్యములు ఏర్పా టు చేసినట్లు ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీ కలకోట చక్రధర్ రెడ్డి ,ఆలయ ఈవో జి నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.








# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి కనిగిరి మండలం కంచర్లవారిపల్లిలో 69.85 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం ఖోఖో క్రీడా కారిణులను అభినందించారు. అలాగే జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 140 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కనిగిరి పట్టణంలో 25 లక్షలతో ఆధునీకరించిన ఎస్సీ హాస్టల్ 2 భవనాన్ని పునః ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో ఆడపడుచులకు 30 రోజులు శిక్షణ ఇప్పించి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు .ఎన్నికల ముందు ప్రతి పక్షంలో కూడా అన్నా క్యాంటీన్ నిర్వహించారని ప్రశంసించారు .టీడీపి ,జనసేన ,బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమం,అభివృద్ధి గురుంచి ప్రతిపక్ష పార్టీ లేని పోని విమర్శలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,యువనేత నారా లోకేష్ రాష్టాభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంకు గుగూల్ సంస్థ రావడంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. నారా లోకేష్ విదేశీ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారుయువగళం పాద యాత్ర ద్వారా నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చి కనిగిరి ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్ ,సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, సాయిబాబ దేవస్థానము అధ్యక్షులు కె.సత్యాలు ,టిడిపి నాయకులు పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ఎమ్.చెంచిరెడ్డి, నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మన్నం సుబ్బయ్య, షేక్ జంషీర్, షేక్ షరీఫ్, రోషన్ సంధాని, గుడిపాటి ఖాదర్, సద్గురు మూర్తి, కొలిపర్తి మారుతీ కుమార్, కొట్టే నాగ ప్రసాద్, పెన్నా వెంకటేశ్వర్లు, బుల్లా బాలబాబు, కె.సురేష్, బాలు ఓబులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని సోమవారందీపావళి పర్వదిన సందర్భంగా వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పీడ్ సైకిల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలిచిన వారికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బహుమతులు అందజేశారు.

**స్పీడ్ సైకిల్ పోటీల్లో గెలిచిన వారి వివరాలు:**

మొదటి బహుమతి చందోలు గ్రామానికి చెందిన జాగౌర్ బాషా రూ. 50,116/-, రెండవ బహుమతి చెరుకుపల్లి కి చెందిన పాలపర్తి దిలీప్ కుమార్ రూ. 40,116/-, మూడవ బహుమతి ఇంటూరు కి చెందిన ప్రజ్ఞా వంశీ రూ. 30,116/-, నాలుగవ బహుమతి గోకరాజు పాలెంకి చెందిన గుంతకల్లు శివ సాయి రెడ్డి రూ. 20,116/- , ఐదవ బహుమతి పొదిలివారిపాలెం కి చెందిన మంచాల సత్యా రెడ్డి రూ. 15,116/, ఆరవ బహుమతి గోకరాజు పాలెం చెందిన ముచ్చు గణేష్ రెడ్డి రూ. 10,116/- లను అందుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, ప్రతి ఏడాది దీపావళి పండుగ సందర్భంగా సొంత మండలంలో యువకులను ఉత్తేజపరుస్తూ, ఆరోగ్యకరమైన క్రీడా పోటీలను నిర్వహించడం అన్వాయితీగా సాగుతుందన్నారు. అలాగే క్రీడలను పోటీ తత్వంతో ఉండడంతో యువకులలో నూతన ఉత్తేజమును నింపేందుకు అవకాశం కలుగుతుందని శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. నిర్వాణకు సహకరించిన వారందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శాసనసభ్యులు వేగేస్తున్న నరేంద్ర వర్మరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అఫ్జల్, నిజాం,వెంకటపతి రాజు, సాంబరాజు, రాకేష్ వర్మ, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పీఎం ఆదర్శ యోజన గ్రామాలను అభివృద్ధి చేయాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



ప్రధానమంత్రి ఆదర్శ యోజన కింద గుర్తించిన గ్రామాలను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఎస్సీలు అధికంగా ఉన్న గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ చెప్పారు. ఆ మేరకు 18 మండలాలలో 59 గ్రామాలను ఎంపిక చేశామన్నారు. ఒక్కొక్క గ్రామానికి కేంద్ర ప్రభుత్వం రూ.20 లక్షల నిధులను కేటాయించిందన్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో మాలిక సదుపాయాల కల్పనకు సూక్ష్మ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అభివృద్ధి పనులపై ఎండిఓల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కార్తీక మాసంలో బీచ్ లకు పర్యాటకుల సంఖ్య పెరగనుందన్నారు. ఈ నేపథ్యంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. బీచ్ ల పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇలాంటి అంశాలపై అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి రాజా దిబోరా, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మెరుగైన శిక్షణలు అందించాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: యువతలో నైపుణ్యాల అభివృద్ధి కొరకు ప్రత్యేక శిక్షణలు బాపట్లలో నిరంతరం కొనసాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ లో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం మేరకు నాణ్యత ప్రమాణాలతో శిక్షణలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు.



నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరంతరం జిల్లాలో 720 మందికి శిక్షణలు ఇవ్వాలన్నారు. డిఆర్‌డి ఏ అనుబంధంగా సి డాప్ శిక్షణలు యువతకు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సంకల్ప బడ్జెట్ నిర్వహణ అవసరం మేరకు ప్రణాళికతో వినియోగించా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన మాదిరిగా పక్కాగా శిక్షణలు నిర్వహించాలన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకా శాలు దొరుకుతాయన్నారు. అధికారులు సమగ్ర సమాచా రంతో హాజరు కావాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజారావు, డిఆర్‌డి ఎపిడి లవన్న, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి మాధవి, తదితరులు పాల్గొన్నారు.



## రైతు నేస్తం పురస్కారానికి వేణుగోపాల్ ఎంపిక

ముండ్లమూరు, మేజ ర్‌న్యూస్: ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు రైతునేస్తం పురస్కారా నికి ముండ్లమూరు గ్రామా నికి చెందిన నల్లబోతు వేణుగోపాల్ ఎంపికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు రైతు పురస్కారానికి పద్మశ్రీ ఐ.వి సుబ్బారావు రైతు నేస్తం పురస్కారానికి' నిష్ణాతులను ఎంపిక చేయడానికి ఏర్పాటు చేసిన కమిటి 'నూతన ఆవిష్కరణ' విభాగంలో వేణు గోపాల్‌ను ఎంపిక చేశారు. ఈ పురస్కారాల కార్యక్రమం ఈ నెల 26న హైదరా బాద్‌లో శంషాబాద్ దగ్గరలో ఉన్న స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఉదయం 11 గంటలకు రైతు నేస్తం, ముప్పవరపు ఫౌం డేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పాల్గొని ఈ పురస్కారం అందచేస్తారన్నారు.

# తీర ప్రాంతమే బాపట్లకు మణిహారం

## పర్యాటక రంగం అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష



సూర్య ప్రతినిధి బాపట్ల:పర్యాటకులకు స్నేహ పూర్వకమైన వాతావరణంలో బీచ్‌లు ఉండేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పర్యాటకులను ఆకర్షించే అంశంపై సంబంధితశాఖల అధికారుల వీక్షణ సమావేశంలో మేథో మథనం కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. బాపట్ల జిల్లా పర్యాటక రంగానికి చాలా కీలకమైనదిగా ఉందని కలెక్టర్ చెప్పారు. ఆరు మండలాలలో సముద్ర తీర ప్రాంతం ఉందన్నారు. సముద్ర తీర ప్రాంతాలైన 17 పంచాయతీలలో బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది పంచాయతీ పరిధిలో తొమ్మిది బీచ్ లలో సింగిల్ యూస్‌ప్లాస్టిక్ నిషేధించాలని ఆదేశించారు. ఆ మేరకు సదరు పంచాయతీ సమావేశాలలో తీర్మానం చేయాలన్నారు. బీచ్ లు కొనసాగే పంచాయతీలలో ఆర్థిక వనరులు పెరగడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బీచ్‌లను అపరిశుభ్రం చేస్తే జరిమానాలు విధించాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే జరిమానా, దుకాణాల వద్ద చెత్త వేసినా, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించినా జరిమానా విధించాలన్నారు. రిసార్ట్స్ వద్ద వేడుకలు జరిగితే పరిశుభ్రత బాధ్యత వారిదేనన్నారు. ఏదైనా కార్యక్రమాలు రిసార్ట్స్ వెలుపల నిర్వహిస్తే నామమాత్రం రుసుము చెల్లించే విధానం ప్రవేశపెట్టాలన్నారు. దుకాణాలకు, వాహనాల పార్కింగ్ కు ధరలు నిర్ణయిస్తూ పంచాయతీలలో తీర్మానం చేయాలన్నారు. ఇలాంటి కార్యక్ర మాల ద్వారా వసూలు చేసే నగదును బీచ్‌ల పరిశుభ్రతకు వినియోగించాలన్నారు. చేసిన తీర్మానాలు పక్కాగా అమలు చేయడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఉండాలన్నారు. ప్రతిరోజు బీచ్ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డిఎల్‌డివోలు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తుపాను ప్రభావంపై అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26వ తేదీ వరకు తుఫాన్ ప్రభావం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సూచించారు. తుఫాన్ ప్రభావంతో చెరువులు, కుంటలకు వర్షపు నీరు భారీగా చేరుతుందని తద్వారా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, తమ పిల్లలు వ్యక్తిగతంగా, స్నేహితులతో కలిసి ఈతలకు వెళ్లాలని ప్రయత్నాలు చేస్తారని, కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి తమ పిల్లలను బయటకు వాగుల్లో, చెరువుల్లో ఈతలు కొట్టేందుకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సుదూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావంపై మండల రెవెన్యూ, పోలీస్ అధికారులతో టెలీకాన్ఫిడెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, అధికార యంత్రాంగం తగు జాగ్రత్తలతో ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తంగా చేయాలన్నారు. కార్యదర్శి భట్టా భాస్కర్‌లు ఎన్నుకొని ప్రమాణ పత్రాన్ని అందజేశారు. మార్కాపురానికి చెందిన బాలయ్యను, దర్శికి చెందిన కీర్తి లను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని బిసి ఉద్యోగులందరిని సమీకరించి ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని, సంఘ బలోపేతానికి క్రియాశీలకంగా పని చేస్తామని తెలిపారు.

## పోలీస్ త్యాగాలు మరువలేనివి

### పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల కోసం పనిచేసే రక్షక భటుల సేవలు అనిర్వచనీయం, ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వస్తుందని తెలిసినా వెనుకడుగు వేయని ధీరులు,ఏ అన్యాయం జరిగినా, ఏ ఆపద కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీస్అని, పోలీసు లేని సమాజాన్ని ఊహించలేమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా, సమాజ శ్రేయస్సుకు నిరంతరం కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, ఉగ్రవాద, తీవ్రవాద చర్యలను ఎదుర్కొంటూ, అసాంఘిక శక్తుల నుండి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి రాజీలేని పోరాటం చేస్తూ అసువులు బాసిన పోలీసు అమర వీరులకు జోహార్లు అని డాక్టర్ లక్ష్మి అన్నారు. శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రాణాలొడ్డి పోరాడిన పోలీస్ అమరు వీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి డాక్టర్ లక్ష్మి ఘననివాళిఅర్పించారు.

## 'భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో జలమయం అవడం, నివాస ప్రాంతాల్లోకి నీరు చేరడం, వాగులు చెరువులు పొరలి కట్టలు తెగడం, తీరప్రాంత గ్రామాల్లో తలెత్తే ప్రత్యేక సమస్యలు రాకపోకలు అంతరాయాలు, త్రాగునీరు, మొదలగు అంశాలతో పాటు విద్యుత్, వైద్య సంబంధమైన విషయాలపట్ల అప్రమత్తతపై మండల ప్రత్యేక అధికారి జిల్లా పశు వైద్య శాఖ సంయుక్త సంచాలకులు ఎన్. వెంకటేశ్వరరావు మండల అధికారులతో సమీక్షించారు. మండల ప్రస్తుత పరిస్థితి, సైక్లోన్ షెల్టర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్జీపాడు గ్రామ శివారులో నివసిస్తున్న గిరిజన కాలనీని మరియు చదలవాడ రామన్న చెరువును సందర్శించారు. గిరిజన కాలనీలో వర్షపు నీరు నిలువ ఉండకుండా పోయేందుకు కాలువ పూడిక తీయించారు. రాత్రికి వారికి భోజనం వసతి కల్పించాలని తాసిల్దార్ కి సూచించారు. బాగా ఇబ్బంది ఏర్పడితే స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రత్యామ్నాయ నివాస ఏర్పాటు చేయాలని తెలిపారు. కొత్తకోట వాగు ఉప్పుగుండూరు నాగన్న వాగు కనపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నాయగారి పట్టపాలెం మొదలగు లోతట్టు ప్రాంతాల గురించి తెలుసుకున్నారు. మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి ఏవైనా అవాంఛనీయా సంఘటనలు జరిగితే తక్షణమే జిల్లా అధికారులకు తెలిపాలని పేర్కొన్నారు. వీరితోపాటు తాసిల్దార్ ఎం. ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో టి. రవికుమార్, వీఆర్వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దీపావళి సంబరాల్లో ఎమ్మెల్యే కొండయ్య కుటుంబం



చీరాల మేజర్‌న్యూస్: దీపాల పండుగ సందడిలో చీరాల శాసనసభ్యులు మద్దులరి మాలకొండయ్య కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాదులోని తన నివాసంలో సినీ హీరో మేనల్లుడు నిఖిల్, తనయులు నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దలూరు మహేందర్‌నాథ్, అమర్నాథ్ పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. టపాసులు కాలుస్తూ, దీపాలు వెలిగిస్తూ ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతి ఇంటికి ఆనందం, వెలుగు నింపాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో అభివృద్ధితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## సౌత్ జోన్ ఖోఖో పోటీల్లో సత్తా చాటాలి






పంగులూరు, మేజర్‌న్యూస్: క్రీడాకారులు అత్యుత్తమంగా ఆడి సౌత్ జోన్ ఖో ఖో పోటీల్లో విజేతగా నిలవాలని నెల్లూరు సిఐ వై పాలరాజు అన్నారు. మండల కేంద్రం పంగులూరులో ఆంధ్ర ప్రదేశ్ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సౌత్ జోన్ ఖోఖో పురుషుల జట్టు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. గత వారం రోజులుగా పంగులూరు గ్రామంలో గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ బాధ్యులు మేకల సీతారామరెడ్డి అధ్వర్యంలో యంఎస్ఆర్ అండ్ బిఎన్ఎం కళాశాల క్రీడ ప్రాంగణంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. క్రీడలకు ఎంపిక కాబడిన పురుషుల జట్టుకు ఎస్సార్ స్పోర్ట్స్ వేర్ అధినేత మేకల శ్రీరామ్ రెడ్డి క్రీడా దుస్తులను బహుకరించారు. ఈ క్రీడా దుస్తులను సిఐ వై.పాలరాజు చేతులమీదుగా క్రీడాకా రులకు అందజేశారు. ఈ క్యాంపు జరగడానికి ముఖ్య కారుకులైన బాచిన గరటయ్య, టిఎస్ఆర్ కే ప్రసాద్ లకు సీతారామరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈక్యాంపుకి ఎంపిక కాబడిన టీంకి కోచ్‌గా ఎస్కే ఆలి నవాజ్, మేనేజర్‌గా ఎన్ అజయ్ కుమార్ వ్యవహరిస్తారని రాష్ట్ర కార్యదర్శి ఎం సీతారాం రెడ్డి తెలిపారు. ఎంపికైన టీము ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరి లో సౌత్ జోన్ నేషనల్ పోటీలు నిర్వహిస్తారని అధ్యక్ష కార్యదర్శులు వివరించారు. ఈసందర్భంగా ప్రకాశం జిల్లా కార్యదర్శి కాశీ విశ్వనాథ్ రెడ్డి అధ్యక్షులు కే.భాస్కర్‌రావు ట్రెజరర్ కే.హనుమంతరావు మన రాష్ట్ర జట్టు మెడల్ సాధి ంచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## నేరాలను నియంత్రించాలి: ఎస్పీ






నాగులుప్పలపాడు, మద్దిపాడు, మేజర్‌న్యూస్: నేరాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు సూచించారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి నాగులుప్పలపాడు, మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లను మంగళవారం ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, మహిళా సహాయక కేంద్రం, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, సిడి ఫైల్స్‌ను, పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలన్నారు. బహిరంగ మద్యపానం జరిగే ప్రదేశాలను గుర్తించి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా ప్రదేశాలను పరిశుభ్రంగా చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బహిరంగ మద్యపానం అరికట్టడం వల్ల నేరాల శాతం గణనీయంగా తగ్గిందన్నారు. ఫిర్యాదు దారుల ఫిర్యాదు లపై సరైన రీతిలో క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. మద్దిపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి, పరిసరాలను పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని సూచిం చారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, యన్.జి పాడు ఎస్సై రజియా సుల్తాన్, మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య, సిబ్బంది ఉన్నారు.

సూర్య www.suryaa.com



# తుఫాన్ హెచ్చరికలతో తీరంలో అలెర్ట్

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు సముద్ర తీరాన్ని తుఫాను షెల్టర్‌ను పరిశీలించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సన్నద్ధత పనులను జిల్లా పంచాయతీ అధికారిఎం. వెంకటేశ్వరరావు, జెడ్పీ సీఈఓ బి. చిరంజీవి, డిఆర్డిఏ పిడి టి నారాయణ, డిఎంఅండ్ హెచ్ఓటి వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించడం జరిగింది, కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రిలీఫ్ సెంటర్లను సందర్శించి, అక్కడి ఎర్పాట్లు, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. అధికారులు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ, తుఫాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను రిలీఫ్ సెంటర్లకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం అధికారులు సముద్ర తీరంలోని లోతట్టు ప్రాంతాల్లో ట్రాన్స్‌యాక్ట్ వాక్ నిర్వహించి పరిస్థితులను పరిశీలించారు. ప్రమాద ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఫీల్డ్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, ఏపిఎం విజయ కుమారి, పంచాయితీ కార్యదర్శి సంపత్ మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్‌తను టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు సీఐకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిఐ రాజేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ స్వర్ణ గీతా, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రప్రధానకార్యదర్శి వరికుంట్ల అనిల్, తానికొండ వెంకట్రావు, పట్టణ ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మంగాపురం ఖాసీం, కంచర్ల శ్రీనివాసులు,పీవీ సురేష్ బాబు, చల్ల హరి ఉన్నారు.

# మండలంలో ప్రశాంతంగా దీపావళి ఉత్సవాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దీపావళి పండుగను సోమవారం మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణం అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి మహిళలు, పిల్లలు యువకులు నూతన వస్త్రాలు ధరించి సమీప దేవస్థానంలలో పూజలు చేశారు. సాయంత్రం దీపావళి అమావాస్య సంధర్భంగా మహిళలు ఇంటిముందు రంగురంగుల ముగ్గుల అలంకరణ చేసి ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఇంటివాకిట్ల ముందు దీపాలు వెలిగించి ఆనందోత్సాహాలతో దీపావళి పండుగ జరుపుకున్నారు. అనంతరం దీపావళి టపాకాయలతో మహిళలు యువకులు పిల్లలు ఆనందంగా దీపావళి మందులు కాల్చారు.

# అభివృద్ధి, సంక్షేమం అమలుపై సమీక్ష



**మొదటిపేజీ తరువాయి** ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు, మండలటిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసురెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురు యాదవ్, అట్లా పెద్దవెంకటరెడ్డి, కంచేటి మురళి, పసుపులేటి కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, దుద్యాల చినగాలయ్యలు పాల్గొన్నారు.





# ఘనంగా నేటి దినపత్రిక సూర్య 19వ వార్షికోత్సవ వేడుకలు

## జిల్లా ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ గొట్టిపాటి నాగేశ్వరరావు

## వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ సంఘాల నేతలు, ఆత్మీయులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి దిన పత్రిక సూర్య 19వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఒంగోలులోని జిల్లా ప్రధానకార్యాలయంలో ఘనంగా జరిగాయి. వార్షికోత్సవ కేక్‌ను జిల్లా ఇన్‌చార్జ్, స్టేట్ బ్యూరో ఇన్‌చార్జ్ గొట్టిపాటి నాగేశ్వరరావు సూర్య కుటుంబ సభ్యులు, ఆత్మీయులు మధ్య కట్ చేశారు. అనంతరం పుష్పగుచ్చాలతో గొట్టిపాటికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతాలతో సత్కరించారు. నిజాన్ని నిర్భయంగా వ్రాసే పత్రికా సూర్య అని కొనియాడారు. భవిష్యత్తులో సూర్య పత్రిక ఇలాంటి మరెన్నో వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉద్యోగ, దళిత, బిసి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు. ఈ



కార్యక్రమంలో పేపర్ సర్కిలేషన్ ఇన్‌చార్జ్ రాజేష్, ఒంగోలు రిపోర్టర్లు వేసుపోగు కోటయ్య, సిహెచ్ నిరసింహారావు, కార్యాలయ సిబ్బంది మాధురి, శ్రీకాంత్ రెడ్డి, ఉమేష్, అనూష్ సాయి, గురు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఆయన అధ్యక్షతన క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో ఇసుక లభ్యత, రవాణా, వర్షాకాలం దృష్ట్యా ముందుగానే ప్రజలకు అవసరమైన స్థాయిలో యార్డులలో అందుబాటులో ఉంచడం, తదితర అంశాలను గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజ శేఖర్ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఇసుక స్టాక్ యార్డుల నిర్వహకులతోనూ, రవాణాదారులతోనూ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడి నిర్వహణ, రవాణాలో ఎదురవుతున్న ఇబ్బందులుపై ఆరా తీశారు. స్థానికంగా ఉన్న వాగులు, వంకలలో లభ్యమయ్యే ఇసుకను స్థానికులే వినియోగించుకోవాలని ప్రభుత్వ మార్గదర్శకాలు



ఉన్నప్పటికీ జరుగుమల్లి నుంచి కొందరు అక్రమంగా ఒంగోలు నగరంలోకి తీసుకువస్తున్నారని, ఫలితంగా ఈ యార్డుల నుంచి సరఫరా చేసే తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని రవాణాదారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఆయా వనరుల నుంచి ఐదు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఇసుకను తరలిస్తున్న వాహనాలపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు, మైనింగ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను నియమించి ఈ అక్రమ రవాణాను నిర్మూ లించేందుకు స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు ఇసుక సరసమైన ధరలో అందుబాటులో ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ లక్ష్యానికి, మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. తమ గ్రామాల్లోని వాగులు, వంకలకు బయట నుంచి వాహనాలు వస్తే వాటిని అడ్డుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఒంగోలు ఆర్డీవో కళావతి, ఒంగోలు డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాసరావు, డిటిసి సుశీల, ఆర్డబ్ల్యూఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, భూగర్భ నీటి వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో ఏ పంటలు సాగు చేయాలో ప్రభుత్వం ప్రకటించాలి

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలి

## మీడియాతో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెండేళ్లుగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించక రైతాంగాన్ని దగా చేసిన ప్రభుత్వాలు ఆరేళ్ళకాలంలో ఆత్మ నిర్భరత్ యోజన పేరుతో మేలు చేస్తామని ప్రకటించడం మరో నయవంచనే నని రైతు సంఘాల నేతలు ధ్వజమెత్తారు. సోమవారం నాడు సంయుక్త కిసాన్ మోర్చాఆధ్వర్యంలో 2026 లో రైతులు ఏ పంటలు సాగుచేయాలో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాల సమన్వయకమిటీ సమావేశం స్థానిక ఎల్ బిజి భవనంలో జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, రైతు కూలి సంఘ నాయకులు మాట్లాడారు. ఎస్ కేఎం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ పాలకులు గత రెండేళ్లుగా రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించక ఉన్నకాడకి అమ్ముకునేలా వ్యవహరించి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టినట్లు దునుమాడారు. రెండేళ్ళుగా రైతులు పండించిన శనగకు ధరలేక 9కోట్ల టన్నులు కోల్డ్ స్టోరేజిల్లో మగ్గుతుందన్నారు. వరి మొదలుకొని ప్రత్తి, పొగాకు, మిర్చి వంటి ఏ పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు దివాలా తీస్తుంటే అక్కడ మోడీ ఇక్కడ చంద్రబాబు కార్పొరేట్ల బొజ్జలు నింపేపనిలో బిజీగా ఉన్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఖరీఫ్ ముగిసి రబి మొదలైన తరుణంలో ఏ పంటలు వేయాలో, ఏ పంటకు ఎంత ధర ఇస్తారో, ఎవరు కొనుగోలు చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు,వామపక్ష, అభ్యుదయ రైతుసంఘాల ఐక్య కార్యాచరణతో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. రాజకీయాలను పక్కనపెట్టి రైతు సంక్షేమం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీల రైతులు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలిత కుమారి, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, రైతు సంఘం నాయకులు ఎంఎస్ సాయి పాల్గొన్నారు.



## యూపీ స్కూల్లో క్రీడా సామాగ్రి పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నాగు బైరు జాహ్నవి రెండవ పుట్టినరోజు సందర్భంగా, తన తాత నాగబైరు శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో విలువైన క్రీడా వస్తువులను రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, ఎంఈఓ పి. వెంకటరామయ్య ముఖ్య అతిథిగా హాజరై బహూకరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి, గ్రామ సర్పంచ్ మున్నంగి వెంకటసుబ్బయ్య, సభ్యులు పాబోలు ఉదయభాస్కర్, నాగబడి సుబ్బారావు, ఆర్ఎంపి సిహెచ్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి. భారతి దేవి, సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్పపీడనంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాబోయే నాలు గు రోజులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ టి.శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ప్రజలందరూ వర్షం, పిడుగుపాటు సమయాల్లో చెట్ల కింద ఉండరాదని నీటి ప్రవాహం ఉండే లోలెవల్ చప్టాల మీద నీటిలో ద్విచక్ర వాహనాలు నడుపునప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఏమైనా సంఘటనలు జరిగినచో కంట్రోల్ రూమ్ నెంబర్ 8112622676 సంప్రదించాలని ఆయన తెలిపారు.

## నేటి నుంచి సద్ది ప్రారంభం



బాపట్ల, మేజర్‌న్యూస్: భగవంతుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. అన్న సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మాల దారణ స్వాములకు శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం వద్ద చద్ది కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ఈ చద్ది కార్యక్రమం బుధవారం నుండి డిసెంబర్ 1వ తేదీ సోమవారం వరకు కొనసాగుతుందని అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అనేక సంవత్సరాలుగా స్వాములకు చద్ది కార్యక్రమం తన ఆధ్వర్యంలో నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతంగా, స్వామి వారి ఆశీస్సులతో మాలదారులకు ప్రతి సంవత్సరం చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాల ధారణ ధరించిన ప్రతి స్వామి చద్ది కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## శంకర్ నాయక్ మృతి పార్టీకి తీరని లోటు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక మృతి తీరని లోటని వరికూటి అశోక్ బా బు అన్నారు.భట్టిప్రోలు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ శంకర్ నాయక్ సోమవారం స్వర్గస్తు లయారు. వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త అశోక్ బాబు వైసీపీ నాయకులతో కలిసి కేతావత్ శంకర్ నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనలో వైసిపి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందించడానికి వైసిపి ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా వైసిపి అధిష్ఠానం అధినేత జగన్మోహనరెడ్డి పిలుపుమేరకు మంగళవారం మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీలో కోటిసంతకాల సేకరణ కార్యక్ర మంలో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామసర్పంచ్ పందిళ్ళ నాగమణి అధ్వర్యంలో దద్దాలకు నాయకులకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా దద్దాలనారాయణ, సర్పంచ్ నాగమణి, నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వైసిపి ప్రభుత్వంలో పేదవిద్యార్థులకు వైద్యవిద్యను అందుబాటులో అందించడానికి రాష్ట్రంలో 17 వైద్యకళాశాలలు మంజూరు చేయించి దాదాపు 75శాతం పనులు పూర్తిచేసి కొన్నికాలేజీల్లో వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం స్వార్థ పూరిత ఆలోచనతో ప్రైవేటుపరం చేయడానికి చర్యలు తీసుకోవడం మంచిపద్ధతి కాదన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామంలో గ్రామస్థుల నుండి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దద్దాలనారాయణ,సర్పంచ్ పందిళ్ళ నాగమణి, జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేల గురవయ్య, బి.వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, యం.ఆటేలయ్య, దనేంకుల నాగేశ్వరరావు, బి.దేవరాజు, డి.వెంకటరాజు, జి.శివ, డి.నాగరాజు, డి.శ్రీనివాసులు, యం.మొరార్జీ, డి.నాగార్జున, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, యస్.నారాయణ, అట్లూరి వెంకటస్వామి, యెహెూషువ, పి.మాధవ, ఆర్.పుల్లయ్య, వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో 'ఎథికల్ హాకింగ్' వర్క్‌షాప్





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నుంచి ఐదు రోజుల "ఎథికల్ హాకింగ్" వర్క్‌షాప్ సైబర్ సెక్యూరిటీ విభా గం. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. రమాదేవి ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. చక్రధర్, డేటా సైన్స్ విభాగాధిపతి డా. పి. పార్థ సారధి, సిఎస్ఇ విభాగాధిపతి డా. ఎం. రాజేష్ బాబు, మరియు ఏఐఎంఎల్ విభాగాధిపతి డా. కె. మనీదీప్ పాల్గొని తమ అనుభవాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకున్నారు. గుంటూరులోని సింతోక్వెస్ట్ Pvt. Ltd. కంపెనీ సీఈఓ రాఘవేంద్ర, టీమ్‌లోని సృజన్, అభి ఈ వర్క్‌షాప్ కోసం రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. విద్యార్థులకు ఎథికల్ హాకింగ్ ప్రాథమిక సూత్రాలు, సైబర్ సెక్యూరిటీ టెక్నిక్స్, ప్రాక్టికల్ హ్యాండ్స్-ఆన్ సెషన్లను అందించారు. ఈ వర్క్‌షాప్ నాలుగు రోజులపాటు కొనసాగి, చివరి రోజు 24 గంటల హాకథాన్‌తో ముగింపు జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస్ సెక్రటరీ మానం నాగేశ్వరావు ,కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. రమా దేవి వర్క్‌షాప్ ఉద్దేశ్యం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ రంగంలో ప్రాక్టికల్ అనుభవం కల్పించడం అని పేర్కొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి దశసహస్రకదళీఫలపూజ



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారికి అమావాస్య సందర్భంగా మంగళ వారం దశసహస్రకదళీ ఫలపూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్ర మం అలంకరణ జరిగింది. తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయదాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక స్వామి వారికి సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ, ఉష్ట్రవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు దశసహస్రకదళీఫలపూజ కార్య క్ర మము నిర్వహించారు. తదనంతరం స్వామి వారికి మహానివేదన పంచహార తులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా ఒంగో లుకు చెందిన పావులూరి నాగేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం అర్చకులు ఉభయదాతలను, భక్తులను, ఆశీర్వ దించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు మంగళవారం, అమావాస్య విశేషమైన పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో దర్శించు కున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌక ర్యం కలగకుండా పాలకమండలి చైర్మన్ చుం డూరి మురళి సుధాకర్‌రావు నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,35,421లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,35,421 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. వీటిలో పూజా టికెట్లు విక్రయం ద్వారా 51,280 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 30,360 శాశ్వత అన్నదాన పథకానికి 40,249 స్వామివారి పంచామృత అభిషేకం పూజలకు 11,032 ఇతర విరాళాలు 2500 కలిపి మొత్తం 1,35,421 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. శాశ్వత అన్నదాన పథకానికి సిఎస్ పురం వాస్తవ్యులు గంటా యర్రయ్య, వెంగమ్మ కుమారుడు గంటా శ్రీను 20,116 రూపాయలు ఇచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేసి దేవస్థానం తరపున అభినందించారు.



## అమరవీరులకు సెల్యూట్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యం రక్షణ పరమావదిగా సమాజ శ్రేయస్సు ఊపిరిగా ప్రజల రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన పోలీసుల అమరవీరుల త్యాగాలు వెలకట్టలేవని హైకోర్టు న్యాయవాది మునిపల్లె సుబ్బయ్య కొనియాడరు. పోలీస్ అమర సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం అడవులదీవి స్టేషన్ పరిధిలో ఎస్సై బత్తుల బాబురావు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుబ్బయ్య పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా జడ్పిటిసి స్కూలు విద్యార్థిని విద్యార్థులతో పోలీస్ అమర వీరులకు జోహార్లు అనే నినాదంతో మెయిన్ రోడ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి వారి సేవలను స్మరచుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు మునేపల్లి రాజారత్నం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయాలి: ఎంపిడిఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి సచివాలయ సిబ్బంది ఉపాధి సిబ్బందికి సూచించారు.మంగళవారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయాన్ని తనిఖీచేసి రికార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా సచివాలయం పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుతీరును అదేవిధంగా ఉపాధిహామీ పథకం కూలీల ఈకెవైసి పురోగతిని అదేవిధంగా యస్సీజనాభా ప్రాతిపదికన పంచాయతీలోని కొండబోయినపల్లె గ్రామాన్ని ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామయోజన పథకం కింద ఎస్సీకాలనీ ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల ప్రణాళికలు గురించి యంపీడిఓ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యంపీడిఓ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలపై ప్రత్యేకశ్రద్ధ వహించి ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ యంపీడిఓ రమణయ్య, ఏపీఓ సుబ్బారావు, సచివాలయ,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం సకాలంలో పంపిణీ చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సకాలంలో డీలర్లు అందరూ సమయపాలన పాటించి పంపిణీ చేయాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ గోపికృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. లబ్ధిదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడంతో పాటు సమయపాలన పాటించాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారిపట్ల దురుసుగా వ్యవహరించకుండా వారితో స్నేహశీలిగా మాట్లాడుతూ పంపిణీ చేయాలి అన్నారు. డీలర్లు అందరూ సి ఎఫ్ ఎం ఎస్ ఐడిలు నమోదు చేసుకోవాలి అన్నారు.నిర్ణీత గడువులోపే డీలర్లు అంద రూ డీడీలను సకాలంలో చెల్లించలన్నారు.రికార్డులన్నీ సక్రమంగా మెయింటైన్ చేస్తూ ఎలాంటి అవకతవలకు పాల్పడకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయాలి అన్నారు.స్మార్ట్ కార్డులు తీసుకోని లబ్ధిదారులను గురించి వారికి పంపిణీ చేయాలన్నారు. సిఎస్ డిటి ఓంకార్ సిబ్బంది పాల్గొన్నారు.






# అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## జోరువానలో అమరవీరులకు నివాళులర్పించిన మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యేలు, డాక్టర్ ఉగ్ర, బిఎన్, కలెక్టర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు ఘనంగా నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. అయినప్పటికీ మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నివాళులర్పించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ





శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబాలకు దూరంగా విధుల నిర్వహణలో పోలీసు, ఇతర భద్రతా సిబ్బంది చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో జిల్లాలో గత ఏడాది 13 మంది పోలీసు సిబ్బంది అమరులైనట్టు తెలిపారు. దేశభద్రతలో, శాంతిభద్రతల పరిరక్షణలో నిస్వార్ధంగా సేవలందిస్తున్న పోలీస్ సిబ్బంది మనందరికీ గర్వకారణమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అందరికీ నమస్సుమాంజలులు తెలిపారు. ప్రతి పేరు వెనుక ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఆ కుటుంబాల త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమని గుర్తుచేశారు. త్యాగం అనేది రెండు రకాలు ఒకటి కనిపించే త్యాగం అంటే ప్రాణాలను కోల్పోవడం, మరొకటి కనిపించని త్యాగం అంటే వారి కుటుంబాలు అనుభవించే మానసిక వేదన అని భావోద్వేగంతో చెప్పారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ప్రాణాలను కోల్పోయిన 191 మంది పోలీస్ బలగాల సిబ్బంది పేర్లు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు చదివి వినిపించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్‌కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మానాయక్, ఉప రవాణా శాఖ కమిషనర్ అర్.సుశీల, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ క్లినిక్ డాక్టర్ భానుమతి, సీఐలు, ఆర్ఐలు ఎస్సైలు, అమరవీరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

## బాపట్లలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం - ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగేశన, జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్

సూర్యప్రతినిధి, బాపట్ల

పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'స్మృతి పెరేడ్' ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజులు అతిధులుగా పాల్గొన్నారు. అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ ముఖ్యఅతిథులకు గౌరవ వందనం సమర్పించి పోలీస్ వాయిద్యాలతో 'స్మృతి పేరేడ్'ను నిర్వహించారు. అమరులైన పోలీస్ వివరాలతో కూడిన 'షహీద్ పుస్తక్ టోలీ'ని ఆర్ఎస్ఐ కె.సుధాకర్ ధీరే చల్‌లో వచ్చి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు అందజేశారు. పుస్తక్ టోలీని జిల్లా కలెక్టర్, ఎస్పీ





అందజేశారు. తదుపరి ఎస్పీ పుస్తక్ టోలీని ఏఆర్ డిఎస్పీ విజయసారధికి అందజే శారు. 'షహీద్ పుస్తక్ టోలీ'లో వున్న అమరవీరుల పేర్లను ఏఆర్ డిఎస్పీ చదివి వినిపించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు జి.రామాంజనేయులు, ఎం.డి.మొయిన్, ఏ.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ పి.విజయసారథి, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియాలు పోలీసు అమర వీరుల స్థూపం వద్దకు చేరుకుని అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగధనులందరికీ పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్‌పీఎఫ్ పోలీసులు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ ఆక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తుండగా, భారీ సంఖ్యలో చైనా సైనికులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన సిఆర్‌పిఎఫ్ పోలీసులపై విరుచుకుపడ్డారని గుర్తుచేశారు.




## శ్రీ హరిహర క్షేత్రంలో శిద్దా రాఘవరావు దంపతులు పూజలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా శ్రీ పార్వతీ సమేత శ్రీ నగరేశ్వరస్వామి ఆలయంలో ఆకాశదీపం వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువైవున్న దేవతలకు విశేష పూజలు నిర్వహించి సోమవారం రాత్రి జరిగిన ఆకాశదీపం వేడుకలో శ్రీ నగరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసంలో దీపావళి సంబరాలు

దర్శి, మేజర్‌న్యూస్: దీపావళి పండుగ నేపథ్యంలో నరసరావుపేటలోని తమ నివాసంలో దర్శి తెదేపా ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దీపావళి టపాసులు కాల్చి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ – డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పిల్లలతో కలిసి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాల్లో భాగమని, ముఖ్యంగా మన తెలుగు ప్రజలు పండుగలను ఘనంగా, సంబరంగా చేసుకుంటారన్నారు. దర్శి నియోజకవర్గ ప్రజలందరికీ మేలు జరగాలని దీపావళి వెలుగులు శాశ్వతం కావాలని, ప్రతి రోజూ పండుగ కావాలని దేవుడ్ని ప్రార్థించారు.



## మండలంలో ఘనంగా దీపావళి వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో దీపావళి పండుగను జరుపుకున్నారు కానీ మధ్య తరగతులకు అందని అన్ని గ్రామాల్లో దీపావళి పండుగను జరుపుకున్నారు. కానీ మధ్య తరగతులకు అందని ధరలు పెరిగిపోయినందు వల్ల కేవలం ధనవంతులే జరుపుకున్నారు. ధరలు పెరిగిపోయినందు వల్ల కేవలం ధనవంతులే జరుపుకున్నారు. వెలిగండ్ల మండలంలో మంగళవారం సాయంత్రం కెనరా బ్యాంక్ సిబ్బంది క్రాకర్స్ వెలిగించి దీపావళిని జరిపారు. సందర్భంగా సోమవారం సెలవు కావడంతో నేడు జరుపుతున్నట్లు మేనేజర్ లోకేష్ తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ మండలంలోని ఖాతాదారులకు, రైతులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.బ్యాంకు సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ సురేష్‌రెడ్డి, ప్రసాద్, నాగరాజు, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగం మరువలేనిది : సిఐ



కనిగిరి, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం మరువలేనిదని కనిగిరి సీఐ షేక్ ఖాజావలి అన్నారు. డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ ఆదేశాల మేరకు పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. పోలీసు సిబ్బంది, విద్యార్థులతో కలిసి పట్టణంలోని ప్రధాన విధులలో ర్యాలీ తోపాటు చర్చి కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, హెచ్‌ఎమ్‌పాడు, పిసిపల్లి ఎస్సైలు టి.శ్రీరామ్, కె.మాధవరావు, బాలకోటయ్య, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎమ్.రమేష్ బాబు, వైష్ణవి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కదిరి నివాసంలో దీపావళి వేడుకలు




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైసీపి పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు నివాస గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కదిరి బాబురావు నివాస గృహంలో లక్ష్మి పూజ చేసి అనంతరం దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలల చైర్మన్ కదిరి ప్రకాశరావు, సెక్రటరీ కదిరి పార్ధసారధి, రక్షిత ఫార్మసీ అధినేత చందన పట్టాభి రామేశ్వరరావు, కదిరి కుసుమ, శ్రీదేవి, రాణి, వసంత, రాజేష్ రమ్య, అవినాష్ శిల్ప దంపతులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభను గుంటూరులో ఆదివారం శివ పూర్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది మంది సభ్యులు హాజరై బిసి ఉద్యోగుల సంక్షేమం కొరకు కొన్ని డిమాండ్లను తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అలాగే ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షులుగా ఒంగోలుకు చెందిన సుబ్బారావును, జిల్లా అధ్యక్షులుగా గిద్దలూరుకు చెందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్‌ను, జిల్లా ప్రధాన కార్య దర్శిగా ఒంగోలుకు చెందిన మధుబాబును, జిల్లా ఉపాధ్యక్షులుగా మార్కా పురానికి చెందిన శివశంకర్‌ను ఏకగ్రీవంగా రాష్ట్రఅధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి: ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు మంగళవారం మండలంలోని హుస్సేన్ పురం, బల్లవరం తదితర సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ సరైన సమయంలో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని రకాల సర్వేలను సచివాలయం సిబ్బంది త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రజల కోసం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన ప్రజలకు వివరించి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత మీపై ఉంటుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది సేవలు విస్తృతం చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సిబ్బంది సమయ పాలన పాటించాలని సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 'మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాల్సిందే'



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వలన పేద ప్రజలు వైద్యవిద్యకు వైద్యంకు దూరమౌతారని అందువలన మెడికల్ కళాశాలల నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చంద్రబాబు బినామీల జేబులు నింపడం కోసమేనని, ప్రైవేటీకరణ వలన ప్రజలకు నష్టం కలుగుతుందని, పీపీపీ విధానాన్ని ఆపాలని మండలపార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. మండలంలోని చీమలమర్రి గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవే టీకరణ విధానానికి వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి. పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి, సంతనూతలపాడు ఇంచార్జి మేరుగ నాగార్జున నేతృత్వంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చీమలమర్రి గ్రామం రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు మాట్లాడుతూ చంద్రబాబు తన బినామీల కోసమే పీపీపీ విధానానికి ఏర్పాటు చేసి ప్రభుత్వ బజానాను దోచిపెట్టె కుతంత్రం చేస్తున్నారన్నారని. గతంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలు ఉండగా వైఎస్సార్సీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకవచ్చి, 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసారని, మిగిలిన కాలేజీలు పలు నిర్మాణ దశలలో ఉండగా వీటిని చంద్రబాబు తన బినామీలకు పీపీపీ పద్ధతిలో కట్టబెట్టే యోచనలో ముందుకెళ్తున్నాడని, దీని వలన పేదలకు వైద్యం, విద్య దూరం అవుతుందని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆపేవరకు వైఎస్సార్సీపీ పేదప్రజల కోసం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అనంతరం గ్రామ ప్రజలచే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ అత్యాల అంకయ్య, గ్రామ ఉపాధ్రాక్షులు మాగులూరి ఇమ్మానేలు, మండల సేవాదళ్ అధ్యక్షుడు చాడారెడ్డి, స్టూడెంట్వింగ్ అధ్యక్షుడు సాదినేని వెంకటరావు,మాగులూరి వెలుగొండయ్య, తిరుపాలు, మాగులూరి అడివయ్య. సుబ్బారావు, ప్రసాదు. రాజు, జడ నాగరాజు ఆర్ వరబాబు తదితరులు పాల్గొన్నారు.


# సచివాలయాలన్ని ఎంపిడివో తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దద్దవాడ నల్లగుంట్ల గ్రామ సచివాలయాలను మంగళవారం స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని సిబ్బంది హాజరును పరిశీలించి దద్దవాడలో అసంతృప్తి వ్యక్తం చేశారు. దద్దవాడ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి రమణతో పాటు ఒక సచివాలయ సిబ్బంది మినహాయించి మిగతా వాళ్ళు లేకపోవడం పట్ల ప్రశ్నించి, సిబ్బంది సరైన సమయానికి రాకపోవడం గ్రేస్ పీరియడ్ దాటినా కానీ కార్యాలయంలో ఉండాలన్న ఆలోచన కూడా లేకుండా ప్రవర్తించటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే హాజరు పట్టీలు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాలని నోటిపై చేసినట్లు తెలియజేశారు. ప్రభుత్వం ఎన్నో రకరకాల ప్రతిష్టాత్మకమైన సర్వేలు, సంక్షేమాల కోసం ఆలోచిస్తుంటే, సిబ్బందిగా పనిచేస్తున్న వ్యక్తులు బాధ్యతారహితంగా వ్యవహరించినట్లయితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, ఇది మంచి పద్ధతి కాదని, సమయానికి సచివాలయానికి రావటం, క్యాంపు వెళ్లినట్లయితే మూమెంట్ రిజిస్టర్‌లో నోట్ చేసి ఉంచటం, పై అధికారులు తెలియజేసిన పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ, నివేదికలు అందజేస్తూ ఉండాలని సూచించారు. అలాగే నల్లగుంట్ల సచివాలయాన్ని కూడా తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమణ, ఖాజా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళలు రొమ్ము క్యాన్సర్(బ్రెస్ట్ క్యాన్సర్)పై అవగాహన కలిగి ఉండాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణం దేవాంగ నగర్ నందు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 35 ఏళ్లు నిండిన మహిళలు రొమ్ము క్యాన్సర్ పరీక్షలను చేయించుకోవాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ను గుర్తించడంతో ద్వారా ఆవ్యాధిని నివారించుకునే అ వకాశం ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ కొందరికే వస్తుందనే అపోహ ఉందని, ఎవరికైనా ఆవ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే రొమ్ము క్యాన్సర్ టెస్టులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే ఆ కుటుంబంలోని మహిళలు ఖచ్చితంగా టెస్టులు చేయించుకోవాలన్నారు. రొమ్ముక్యాన్సర్‌కు ఐదు రకాల చికిత్సలు ఉన్నాయని, సరైన క్రమంలో టెస్టులు, మందులు వాడితే క్యాన్సర్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ నివారణకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి

ఉలవపాడు, మేజర్ న్యూస్: మోటార్ సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో పంది యశ్వంత్ (23) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మృత్యుడు కందుకూరు పరిధిలోని బలిజ పాలెంకు చెందిన వ్యక్తి. కావలిలోని తన బావ ఇంటికి వెళ్ళి తిరిగి స్వగ్రామం బలిజ పాలెంకు మోటార్ సైకిల్ పై వస్తుండగా 16 నెంబర్ జాతీయ రహదారి రాజుపాలెం సమీపంలో నెల్లూరు నుండి ఒంగోలు వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృత్యుడి బావ మదన్మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.